🌐 : www.aknu.edu.in
✉ : nannayavani@aknu.edu.in
▶ : nannayanewstv
f : Adikavi Nannaya University
☎ : 9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కె.పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 33 | 15-05-2023 | పుటలు : 8

# స్మరణిక

## (ఆచార్య ఎస్.టేకి నివాళి ప్రత్యేక సంచిక)

## నన్నయ ఓ.ఎస్.డి ఆచార్య ఎస్. టేకి మృతి, నివాళి

ఆదికవి నన్నయ యూనివర్సిటీ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ మరియు ఓ.ఎస్.డిగా బాధ్యత నిర్వహిస్తున్న ఆచార్య ఎస్.టేకి(53) గుండెపోటుతో మృతి చెందారు. గురువారం ఉదయం రాజమండ్రి లోని ఆయన స్వగృహంలో అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారని రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్ తెలియజేశారు.ఆయన మరణవార్త యావత్ నన్నయ విశ్వవిద్యాలయాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆచార్య ఎస్.టేకి 1993 భారతీయ విద్యా భవన్ జల్గావ్ లో, 1995 ఉత్తర మహారాష్ట్ర విశ్వవిద్యాలయం జల్గావ్ లో లెక్చరర్ గా వృత్తిని చేపట్టారు. 1998 ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్మెంట్ భోపాల్ లో రీసెర్చ్ అసోసియేట్, 2007 నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, ఫరీదాబాద్ లో అసిస్టెంట్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించారు.2009లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ మేనేజ్మెంట్ ఆచారునిగా వృత్తిని చేపట్టి ఉత్తమఆచార్యునిగా గుర్తింపు పొందారు.యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా,ఈసీ మెంబర్ గా, ప్రిన్సిపాల్ గా, డీన్ గా, కీలక బాధ్యతలు నిర్వహించి విశ్వవిద్యాలయ పరిపాలన వ్యవహారాలలో చురుగ్గా పాల్గొనేవారు. ప్రస్తుతం యూనివర్సిటీ ఓ.ఎస్.డి గా మరియు ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించారు.ఆచార్య ఎస్.టేకి మరణవార్తను విన్న యూనివర్సిటీ అధికారులు,అధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు,పూర్వ అధికారులు, ప్రముఖులు రాజమండ్రిలోని స్వగృహంలో ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు.



**ఎందరో జన్మిస్తారు. అందరూ మరణిస్తారు. కానీ కొందరు జన హృదయాల్లో శాశ్వతంగా ఉండిపోతారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల, అధ్యాపకుల,సిబ్బంది మిత్రుల, బంధువుల హృదయాల్లో తమదైన ముద్ర వేసిన వ్యక్తి ఆచార్య ఎస్. టేకి. వారికిదే విశ్వవిద్యాలయ అక్షర నివాళి!!**

# ఆచార్య ఎస్.టేకి కి నన్నయ ప్రగాఢ సంతాపం

ఆచార్య ఎస్.టేకి మృతికి విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు. శుక్రవారం యూనివర్సిటీ ఈసీ హాల్ లో ఆచార్య ఎస్.టేకి సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టేకి చిత్రపటానికి రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మరియు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఆచార్య ఎస్.టేకి గురువారం ఉదయం అకస్మాతుగా గుండెపోటుతో మృతి చెందారని, ఆయన మరణం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి తీరని లోటని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట సమీపంలోని మరేడుబాక గ్రామంలో మే 28 1969న టేకి సూరయ్య జన్మించారని తెలిపారు. 2009లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ మేనేజ్మెంట్ ఆచార్యునిగా వృత్తిని చేపట్టి ఉత్తమ ఆచార్యునిగా, పరిశోధకునిగా గుర్తింపు పొందారని అన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా, ఈసీ మెంబర్ గా, ప్రిన్సిపాల్ గా, డీన్ గా, కీలక బాధ్యతలు నిర్వహించి విశ్వవిద్యాలయ పరిపాలన వ్యవహారాలలో చురుగ్గా పాల్గొనేవారని చెప్పారు. ప్రస్తుతం యూనివర్సిటీ ఓ.ఎస్.డి గా మరియు ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ అకస్మాత్తుగా మృతి చెందడం అందరిని దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. వారి కుటుంబానికి విశ్వవిద్యాలయం అండగా ఉంటుందని, సిబ్బంది అందరూ వారి కుటుంబానికి ఆదరణగా నిలవాలని సూచించారు.అలాగే ఆయా మాధ్యమాల ద్వారా ప్రముఖులు ఆచార్య ఎస్.టేకి మృతికి సంతాపాన్ని తెలియజేసారని అన్నారు. నూతన వీసీ గా నియమితులైన ఆచార్య కె.పద్మరాజు, పూర్వ ఉపకులపతులు ఆచార్య కె.నిరూపరాణి, ఆచార్య అల్లం అప్పారావు, ఆచార్య పి.జార్జ్ విక్టర్, ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు, ఆచార్య ఎ.వి.ప్రసాదరావు, ఆచార్య మొక్కా జగన్నాథరావు, ఆచార్య జి.వి.ఆర్. ప్రసాదరాజు లు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారని చెప్పారు. అలాగే ఆచార్య బట్టు గంగారావు, డా.నందమూరి లక్ష్మీపార్వతి, డా.నైనా జైస్వాల్, డి.పి.ఆర్.ఓ. ఫ్రాన్సిస్, స్థానిక నాయకులు, అధికారులు మరియు అనుబంధ కళాశాలల ప్రతినిధులు సానుభూతిని తెలియజేసారన్నారు. తరువాత ఆచార్య పి.సురేష్ వర్మ, ఆచార్య కె.శ్రీరమేష్, ఆచార్య వై.శ్రీనివాసరావు, ఆచార్య డి.జ్యోతిర్మయి, డా.బి.కెజియారాణి, డా.ఎం.కమలకుమారి, డా.పి.విజయనిర్మల, డా.ఎ.మట్టారెడ్డి, డా.కె.దీప్తి, డా.ఎన్.ఉదయభాస్కర్, డా.ఉమమహేశ్వరిదేవి, సీఈ ఎస్.లింగారెడ్డి లు ఆచార్య ఎస్.టేకితో తమకు ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకుంటూ సంతాపాన్ని తెలియజేసారు. దేవుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబానికి మనమంతా అండగా నిలవాలని కోరారు. అనంతరం టేకి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




స్వర్గీయ ఆచార్య ఎస్.టేకి చిత్రపటానికి నివాళులర్పించిన అధికారులు,సిబ్బంది.

# సంపాదకీయం



## సంస్మరణ

"కన్నుతెరిస్తే జననం
కన్నుమూస్తే మరణం
రెప్పపాటేగదా ప్రయాణం!"

క్షణంలో....ఈ క్షణం చరిత్ర
అయిపోతుంది!
మనప్రక్కనే అంతవరకు నడుస్తు
న్న మనిషి కాలమాంత్రికుని మంత్రదండంతో మాయమై పోతే........!
మరలిరాని లోకాలకు మరలి పోతే.....!
ఎంత బాధ! ఎంత వ్యథ!
ఆ వ్యక్తి మనకిమిగిల్చిన
జ్ఞాపకాలు మన స్మృతిపథంలో
నడయాడుతూనే ఉంటాయి.
పోయినవారి మంచితనం మంచి లక్షణాలు మన జీవన గమనానికి మార్గదర్శకత్వం వహిస్తాయి.

"యద్యదాచరతిశ్రేష్ఠః
తత్తదేవేతరోజనః
సయత్ప్రమాణంకురుతే
లోకస్తదనువర్తతే"

ఒక మహనీయుని ప్రవర్తనను
పదిమంది ప్రమాణంగా స్వీకరించి అనుసరిస్తారు.

మరణం-ప్రేమ అనే రెండురెక్కల మీద మనిషి దివంగతుడౌతాడట! ప్రకృతి ఋణం తీర్చుకొనటమే మృతి! మృతి నిజస్వరూపం
మనకి ప్రియమైనవారు కానరాని లోకాలకి సాగిపోయినపుడే తెలిసివస్తుంది.

చావులోనే మనిషి గొప్పతనం
తెలుస్తుందంటారు పెద్దలు.
మరణం మనిషి జీవనానికి మకుటం!

"మరణిస్తే నాకు విచారం లేదు.
ఎందుకంటే...నేనుదేవుని చేరుతాను!
జీవించినా నాకు భయం లేదు.
ఎందుకంటే...నన్ను దైవం ఆదుకుంటాడు!!"
ఈ భావనతో మనిషి తన బ్రతుకు గడపాలి.
పరిణామ శీలమైన దేహం
రూపాంతరం చెందటం
జీవ నైజం...అదేమరణం!
పరోపకార పరాయణులై జీవించిన మహాత్ములకి మరణం
ఉండదు. వారు చిరంజీవులు!
అటువంటివారికి చావంటే భయం ఉండదు. కారణం...
మరణం వచ్చినపుడు అతడు
లేడు. అతడు ఉన్నప్పుడు
మరణం ఆయనను చేరదు!

"నిత్యం సన్నిహితో మృత్యుః"
మరణం మనిషికి నీడ!
కనుక మనిషి కర్తవ్యం-ధర్మ నిర్వహణం!ఇటువంటి సల్లక్షణాలతో జీవన సాఫల్యం పొందిన మహానుభావులు ఆచార్య ఎస్.టేకి.

ఆచార్యులు,ప్రధానాచార్యులు,
పీఠాధిపతి,కులసచివులు,ప్రత్యేక అధికారి, విశిష్ట పరిశోధకులు....ఎన్ని పాత్రలు.

పుట్టుక మీది...మృతి మీది
బ్రతుకంతా...విశ్వ విద్యాలయానిది!!

మీ సేవలజ్ఞాపకాలు ఇక్కడ ఎప్పుడూ పదిలంగానే ఉంటాయి.

- నన్నయవాణి

## నిర్వహణ దక్షులు

ఆచార్య టేకి వంటి సమర్థులైన అధ్యాపకులు, పాలనాదక్షుల్ని మనం కోల్పోవడం చాలా విచారకరం. విశ్వవిద్యాలయానికి తీరనిలోటు. జేఎన్టీయూ కి వచ్చినప్పుడు కలుస్తూ ఉండేవారు. ఫోన్లో మాట్లాడుతూ ఉండేవారు.ఆయన ఆలోచనల్ని నాతో పంచుకునే వారు.నిత్య పరిశోధనలు ప్రాజెక్టు నిర్వహణలో బిజీగా ఉండేవారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు సద్గతి శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

**ఆచార్య కె.పద్మరాజు**
**ఉపకులపతి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం**

## చిరునవ్వుకు చిరునామా

టేకి గారితో చాలాకాలం నుంచి కలిసి పనిచేసిన అనుభవం మీదట ఆయన ఆలోచనలు, ఉద్దేశాలు, నిర్వహణ సామర్థ్యాన్ని దగ్గర నుండి చూశాను. వారిలోని మంచితనం, పాజిటివ్ దృక్పథం, చిరునవ్వు ఇతరులకు మార్గదర్శకమైంది. నిరంతరం ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండేవారు వారిని తీరికగా చూసిన సందర్భాలు కూడా లేవు. ఇంగ్లీషు, తెలుగు, హిందీ ఈ మూడు భాషల్లో కలిపి మాట్లాడేసేవారు. అందరికీ అది అర్థమయిపోయేది కూడా. హుషారుగా, నిర్మలంగా ఉండే ఆయనను మృత్యువు హఠాత్తుగా తీసుకొని వెళ్ళిపోవడం చాలా బాధ కలిగించింది. వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని,క్షేమాన్ని ఇవ్వాలని కోరుకుంటు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**ఆచార్య టి.అశోక్**
**కులసచివులు, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం.**

## అంకితభావంతో పనిచేశారు

విచారకరమైన వార్తవిని నేను షాక్ అయ్యాను.నా బాధను చెప్పడానికి నాకు పదాలు దొరకటంలేదు. ప్రొఫెసర్ టేకి నాకు మంచి స్నేహితుడు.అంతేకాక ఓ.ఎస్.డి.గా అంకితభావంతో పరిపాలనను అందించారు. ఆయన కుటుంబానికి, ఆయన భార్య, పిల్లలకు నా ప్రగాఢ సానుభూతి.ఈ కష్టాన్ని ఎదుర్కొనే శక్తిని,ధైర్యాన్ని ఆమెకు ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

**ఆచార్య మొక్కా జగన్నాథరావు**
**పూర్వ ఉపకులపతి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం.**

## మంచి మనిషి

టేకీగారు అత్యంత సహృదయులు. మంచి మనిషి. అలాగే దైవభక్తులు. విశ్వవిద్యాలయం అప్పగించిన అనేక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన సబ్జెక్టు ఆయన మేనేజ్మెంట్ ని ఆయన పరిపాలన వ్యవహారంలో అనువర్తింపజేశారు. ఆయనలేని లోటు ఎవరూ తీర్చలేరు. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నాను.

**డా.పి.వెంకటేశ్వరరావు,**
**ప్రిన్సిపాల్,కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్**

## ఆత్మీయులు..

టేకి గారు నాకు ఎంతో ఆత్మీయులు. వివిధ బాధ్యతల నిర్వహణలో విశ్వవిద్యాలయానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల్లో ఆయనతో మమేకమై పనిచేసినప్పుడు ఆయన మనస్తత్వం, సమర్ధత ఎంతో గొప్పదని అనిపించింది. అలుపెరుగని శ్రమజీవిగా ఆయనను నేను భావిస్తూ ఉంటాను. నన్ను భయ్యా అని పిలిచేవారు. ఆ మాట నాకు ఎంతో ఆత్మీయతను కలిగించేది. ఎడ్యుకేషన్ కాలేజీని ప్రారంభిస్తున్న సమయంలో ఆయన సహకారాన్ని నేనెప్పుడూ మర్చిపోలేను. గొప్ప అధ్యాపకుని కోల్పోయాం. ఆయన అకాల మరణం చాలా విచారాన్ని కలిగించింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

**ఆచార్య కె.సుబ్బారావు**
**ప్రిన్సిపాల్, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్**

## ప్రొఫెసర్ టేకిసర్..

సామర్థ్యం, నిబద్ధత, అంకితభావం, గౌరవం, సానుభూతి, స్నేహపూర్వక స్వభావం ఉన్న వ్యక్తి. గొప్ప మార్గదర్శి, గురువు, సలహాదారు, నాయకుడు. దయగల స్వభావంతో హృదయాలను గెలుచుకునేవారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఒక వరం, మానవాళికి మరియు ప్రకృతికి ఒక వరం. మీరు ఎక్కడ ఉన్నా మా వందనాలు స్వీకరిస్తారని ఆశిస్తున్నాను.

**డా.ఎం.కమలకుమారి**
**ప్రిన్సిపాల్, కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్**

## మంచిఫ్రెండ్ ను మిస్సయ్యాను

నేను ఇన్చార్జ్ వీసీ గా బాధ్యతలు నిర్వహించేటప్పుడు టేకి గారు రిజిస్ట్రార్ గా సేవలందించారు. నాకు అన్ని విషయాలను షేర్ చేసుకొనే మంచి ఫ్రెండ్ ని మిస్ అయ్యాను. విశ్వవిద్యాలయ కార్యక్రమాలతో పాటు,వ్యక్తిగత విషయాలను పంచుకొనేవాళ్ళం. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఉపయోగపడుతుందనే ప్రతీ పనికి ఆయన ముందుండేవారు. వేదికపై మైక్ తీసుకొని సులభంగా మాట్లాడే ధైర్యం, స్కిల్స్ ఉన్నవ్యక్తి. వారి కుటుంబానికి ఆదరణ కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను.

**ఆచార్య పి.సురేష్ వర్మ, డీన్, అకడమిక్ అఫైర్స్**

## మంచి స్నేహితుడిని కోల్పోయాను

ప్రొఫెసర్ టేకి నాకు మంచి స్నేహితుడు. మేమిద్దరం ప్రకృతిని ఎక్కువ ప్రేమించేవారం. ఆయన మరణ వార్త హృదయ విదారకంగా మారింది. ప్రిన్సిపాల్స్ గా, డీన్స్ గా, ఈసీ మెంబర్స్ గా మేమిద్దరం సమాన బాధ్యతలను నిర్వహించాం. విశ్వ విద్యాలయానికి తలలో నాలుకలా ఉండేవాడు. ఏదైన పనిని పూనుకుంటే దానిని పూర్తి చేసే వరకు ఊరుకోరు. ఎంతో సహకారిగా ఉండే మంచి స్నేహితుడిని కోల్పోవడం బాధగా ఉంది. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకుర్చాలని ప్రార్థిన్నాను.

**ఆచార్య కె.శ్రీరమేష్**
**డీన్, సీడీసీ**

## పరిశోధనకు మార్గదర్శి

ఆచార్య ఎస్.టేకి సర్ మంచి పరిశోధకులు. ఆయనతో పాటు ఉన్న వారికి పరిశోధనల పట్ల ఆసక్తిని పెంచే వారు. ఆ విధంగా నా పరిశోధనలకు మార్గదర్శిగా సలహాలు సూచనలు ఇచ్చేవారు. ఆయనతో కలిసి ఎన్నో కమిటీలలో పని చేసి పాజిటివ్ గా ఎక్కువ మంది సహాయం చేసే స్వభావాన్ని అలవర్చుకున్నాను. ఆయన మరణం ఒక కల అయితే బాగుంటుంది అనుకుంటున్నాను.

**డా.పి.విజయనిర్మల**
**ప్రిన్సిపాల్, కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ**

## సానుకూలంగా స్పందించే వ్యక్తి

విశ్వవిద్యాలయంలోని వివిధ కార్యక్రమాలు,సమావేశాలలో వచ్చే విషయాలపై సానుకూలంగా స్పందించే వ్యక్తి ప్రొఫెసర్ టేకి. నిరంతరం పాజిటీవ్ ఆలోచనలతోనే ఉండేవారు. ఎవరికి ఎప్పుడు హాని చేయలేదు. అందరిని ఒకే విధంగా చూసేవారు. ఆయనను స్మరించుకుంటూ అందరూ ఒక కుటుంబంగా ముందుకు వెళ్ళాలని కోరుకుంటున్నాను.

**ఆచార్య వై.శ్రీనివాసరావు**
**డిపార్టమెంట్ ఆఫ్ జియో సైన్సెస్**

## మనసుల్ని గెలుచుకున్నారు

యూనివర్సిటీకి రాకముందు నుండి ఫోన్లో మాట్లాడేవారు. అందరితో మంచిగా మాట్లాడేవారు. ఎవరితోను ఆర్గ్యుమెంట్ చేసేవారు కాదు. ఆర్గ్యుమెంట్ ను గెలవాలనేది ఆయన ఉద్దేశం కాదు. మౌనంగా ఉండి మనసల్ని గెలిచే వారు. ఎవరికి ఎప్పుడు హాని చేయలేదు. మండపేటలో చిన్న పల్లెటూరులో పుట్టి ఎంతో ఉన్నత స్థానానికి చేరుకున్నా ఒదిగి ఉండేవారు.మరణ వార్త విన్న వెంటనే కన్నీరు ఆగలేదు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి.

**ఎస్.లింగారెడ్డి,**
**కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్**

## ఆరోగ్యంపట్ల ఎంతో శ్రద్ధగా ఉండేవారు

ఆచార్య టేకిగారు ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ తీసుకొనేవారు. ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని తీసుకుంటూ, క్రీడలతో శరీర వ్యాయామాన్ని చేస్తూ ప్రత్యేక శ్రద్ధగా ఉండేవారు. బయోలజిస్ట్ గా ఆయన చనిపోవడానికి కారణాలు తెలియడం లేదు. ఆయన మరణం ఎంతో షాక్ గా ఉంది. ఉద్యోగానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చే వారో కుటుంబానికి అంతే ప్రాధన్యతనిచ్చేవారు. రెండింటిని బ్యాలెన్స్ చేసుకొని చక్కని జీవితాన్ని జీవించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ధైర్యం కలగాలని కోరుకుంటున్నాను.

**డా.ఎ.మట్టారెడ్డి**
**డీన్ ఎగ్జామినేషన్స్**

## మంచి సహోదరున్ని కోల్పోయాను

టేకి సార్ మా అన్నయ్యను పోలి ఉంటారు. మంచి సహోదరున్ని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉంది. నన్ను ఎంతో ప్రోత్సహించారు. ఎప్పుడూ సూటులోనే ఉండేవారు. 2009 నుండి ఆయనతో పరిచయం ఉంది. ఆయనతో కలిసి అనేక కార్యక్రమాలు నిర్వహించాను. ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ గా ఎప్పుడు, ఏ కార్యక్రమం చేసిన వచ్చి సహకరించేవారు. ఇటువంటి సంఘటనలు జరుగుతున్నప్పుడు మనం ఎంతవరకు సహకారులుగా ఉంటున్నామనేది ఆలోచించుకోవాలి.

**డా.బి.కెజియారాణి**
**అధ్యాపకురాలు,**
**ఇంజనీరింగ్ కాలేజ్**

## విజనరీ... లెజెండరీ

జీతం జేబు నింపుకోవడానికి మాత్రమే కాదు. జవాబుదారులం కూడా అంటూ యూనివర్సిటీ సర్వతోముఖ అభివృద్ధి కొరకు ఒక విజన్ తో ముందుకు దూసుకు వెళ్లిన విజనరీ ప్రొఫెసర్ టేకి. సామాన్య కుటుంబ నేపథ్యం నుంచి అంచెలంచెలుగా పైకి ఎదిగి తన ఊరంతా 'ఈ పెద్ద సార్ లా అవ్వాలి' అని పేరు ప్రతిష్టలు సంపాదించిన లెజెండరీ.
మీరు అందించిన స్ఫూర్తిని స్మరించుకుంటూ...

**డా.వి.పెర్సిస్**
**అధ్యాపకురాలు,కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్**



## మేనేజ్మెంట్ విభాగాన్ని ఎంతో అభివృద్ధి చేసారు.

అన్ని విషయాలలోను ఎంతో సహకారిగా ఉండేవారు. మేనేజ్మెంట్ విభాగానికి ఆయన లేని లోటు తీరనిది. నిధులు లేకపోయినా సదస్సులు, సమావేశాలు నిర్వహించేటప్పుడు ఎంతో కన్ఫిడెన్స్ గా ఉండేవారు. ఆయన అనుకున్నట్టే కార్యక్రమాలు ఎంతో విజయవంతం అయ్యేవి. మేనేజ్మెంట్ విభాగాన్ని నన్నయ విశ్వవిద్యాలయంలో ఎంతో ప్రోత్సహించి, అభివృద్ధి చేసారు. విశ్వవిద్యాలయానికి కార్మికుడుగా పని చేసారు. వర్సిటీ సహకారంతో సిబ్బందికి ఇన్సురెన్స్ పాలసీలను కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**డా.ఎన్.ఉదయభాస్కర్**
**డీన్, స్టూడెంట్ అఫైర్స్**

## మేనేజ్మెంట్ విభాగానికి తీరని లోటు

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో మేనేజ్మెంట్ విభాగం అభివృద్ధి చెందడానికి సార్ సహకారం ఎంతో ఉంది. ఫ్యాకల్టీకి ఎంతో సహకారంగా ఉంటూ ప్రోత్సహించేవారు. విద్యార్థుల కార్యక్రమాలలో ముందుండేవారు. కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఫెస్టివల్స్ నిర్వహణ, మేనేజ్మెంట్ సెమినార్స్ వంటివి ఎంతో ఉత్సహంతో నిర్వహించేవారు. ఆయన మరణం మేనేజ్మెంట్ విభాగానికి చాలా పెద్ద నష్టం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఆదరణ కలగాలని కోరుకుంటున్నాను.

**డా.పి.ఉమమహేశ్వరి**
**మేనేజ్మెంట్ విభాగాధిపతి**

## తీసుకున్న జీతానికి న్యాయం చేసేవారు

యూనివర్సిటీలోని ఒక దిగువ తరగతి ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ నెల జీతం, నాకు ప్రభుత్వం ఇచ్చే ఒకరోజు జీతంతో సమానం. కాబట్టి నేను ఎంతో నిబద్ధతతో తీసుకున్న జీతానికి న్యాయం చేయాలి అనేవారు. చివరిసారిగా ఫోన్లో నాతో మాట్లాడిన సంభాషణలు ఇవే. ఆ విధంగానే విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం తీసుకున్న జీతానికి న్యాయం చేశారు.

**నందెపు నాగేంద్రరావు**
**యూనివర్సిటీ లీగల్ ఆఫీసర్**

---

## శ్రేయోభిలాషిని కోల్పోవడం బాధాకరం

ప్రొఫెసర్ టేకి విశ్వవిద్యాలయపు మూల స్తంభాలలో ఒకరు. అతను నా అభిప్రాయాలను మంచిగా ఉన్నా, నిరాశగా ఉన్నా ఎలాంటి సంకోచం లేకుండా పంచుకోగలిగేవారు. నేను మహిళా హాస్టల్కి ఇంతకు ముందు చీఫ్ వార్డెన్గా ఉన్నప్పుడు సార్ నిరంతరం తన సహాయాన్ని అందించేవారు. కోవిడ్ సమయంలో కీలక పాత్ర పోషించారు, అందుకు నేను అతనికి కృతజ్ఞతలు చెప్పాలి. రిజిస్ట్రార్గా, ప్రిన్సిపాల్గా తన పాత్రను చక్కగా నిర్వర్తించారు. ఆయన సమక్షంలో సమావేశాలు రసవత్తరంగా మారతాయి. నాక్ సమయంలో ఓ.ఎస్.డి గా ఆయన సమయానుకూలంగా సహాయాన్ని అందించారు. లేకుంటే సైన్స్ కాలేజ్, అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ, ఉమెన్స్ హాస్టల్ కోసం నాక్ తయారీని చూసుకోవడం నాకు కష్టంగా ఉండేది. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. శ్రేయోభిలాషిని కోల్పోవడం ఎంతో బాధాకరం.

**ఆచార్య కె.రమణేశ్వరి**
**డీన్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్**

## నన్నయ విశ్వవిద్యాలయానికి తీరనిలోటు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఉత్సాహంగా పని చేసే ఒక ఆచార్యుని, అధికారిని కోల్పోవడం ఎంతో బాధకరం. ఆచార్య టేకి మరణం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి తీరని లోటు. ఆయన మరణానికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకురాలని దేవున్ని ప్రార్థిస్తున్నాను.

**ఆచార్య అల్లం అప్పారావు**
**పూర్వ ఉపకులపతి**

---

## నాకిష్టమైన మిత్రుడు టేకి

టేకి లేరనే వార్తను నమ్మలేకపోయాను. మనసు గాయపడింది. టేకీతో నాకున్న అనుబంధం అటువంటిది. మా టేకి సూరయ్య అని పిలుచుకునే వాణ్ణి. ఎస్. టేకి అంటే నాకు విచిత్రంగా అనిపించేది. సభల్లో మన తెలుగు వ్యక్తే అని చెప్పేవాన్ని. మంగా దేళ్ళ విశ్వవిద్యాలయంలో ఏ పని అప్పగించినా సమర్థవంతంగా పూర్తి చేశారు. నాకు చిరకాల మిత్రుడు. డిపార్ట్మెంట్కి, యూనివర్సిటీ కి కూడా తీరని లోటు. వారి ఆత్మకు సద్గతి శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు**
**పూర్వ ఉపకులపతి.**

## ఆచార్య టేకి పట్టుదలతో పని చేసేవారు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యావేత్తగా, పరిశోధకునిగా, అధికారిగా చక్కని సేవలు అందించారు. ఆచార్య టేకి పట్టుదలతో పని చేసేవారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాను.

**ఆచార్య పసలపూడి జార్జ్ విక్టర్**
**పూర్వ ఉపకులపతి**

## యూనివర్సిటీ ఒక పిల్లర్ ని కోల్పోయింది

నేను వీసీ గా బాధ్యతలు నిర్వహించినప్పుడు రిజిస్ట్రార్ గా ఎంతో సహకారాన్ని అందించేవారు. యూనివర్సిటీకి మూల స్థంభంగా ఉండేవారు. యూనివర్సిటీ ఒక పిల్లర్ ని కోల్పోయినట్లు అనిపిస్తుంది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఆదరణ కలగాలని కోరుకుంటున్నాను.

**డా.ఎ.వి.ప్రసాదరావు,**
**పూర్వ ఉపకులపతి**

## క్లిష్ట సమయాల్లో అండగా నిలిచేవారు

ఆచార్య టేకి గారి ఆకస్మిక మరణం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఒక తీరని లోటు. టేకి గారు విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా ప్రవేశించినది మొదలు ఆయన అధిరోహించిన వివిధ పదవులకు న్యాయం చేసిన విధానం పలు క్లిష్ట సమయాల్లో ఉపకులపతులకు అండగా నిలబడ్డ తీరు శ్లాఘనీయం. సహచరుల హృదయాల్లో కలకాలం నిలిచిపోతారని ఆశిస్తూ.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మరియు వారి కుటుంబ సభ్యులందరికీ ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థన చేస్తూ...

**డా.కె.వి.స్వామి,**
**అసోసియేట్ ప్రొఫెసర్, జియోసైన్స్ డిపార్టుమెంట్**

## ఆత్మీయ సంబోధన

ఆచార్య టేకి గారు చాలా మంచి వ్యక్తి. మంచి నిర్వాహకుడు, గొప్ప విద్యావేత్త. అభిమానంగా పలకరిస్తారు. ముఖ్యంగా అధ్యాపకులుని డాక్టర్ అండ్ ప్రొఫెసర్ అని చక్కగా తనదైన శైలితో సంబోధిస్తారు. సర్ ఫోన్ మనకి చేసినప్పుడు హాయ్ డాక్టర్ . హౌ అర్ యు అని అడిగిన తర్వాతనే టాపిక్ మాట్లాడతారు. స్ట్రైయిట్ ఫార్వర్డ్ వ్యక్తి. చిన్నవాళ్ళని ప్రోత్సహిస్తారు. మొక్కలు నాటడం, వేదికపై మాట్లాడటం సార్ కి చాలా ఇష్టం.

**డా.కె.నూకరత్నం**
**అధ్యాపకురాలు, జియో సైన్సెస్ విభాగం**

## సోదర భావంతో మెలిగారు

కరోన బారిన పడిన తదుపరి వారు నా పట్ల సోదర భావంతో మెలిగారు. వారి మనోభావాలను ఓపెన్ గా తెలియజేసేవారు. ఒక మంచి సహవాసం నెలకొంటుందనే ఆనందం అవిరై పోయింది. విషాదం మిగిలింది. అయన హఠాన్మరణం యూనివర్సిటీ కి తీరనిలోటు.

**ఆచార్య డి.జ్యోతిర్మయి,**
**డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్**

## సహధ్యాపకులకు ఎంతో సహకారం అందించేవారు

విశ్వవిద్యాలయ అధికారిగా ఆయనతో పాటు పని చేసే అధ్యాపకులకు ఎంతో సహాయ సహకారాలను అందించేవారు. అధ్యాపకులకు రావల్సిన బెనిఫిట్స్ వచ్చే విధంగా ప్రయత్నించేవారు. దేనినైన అడిగి సాధించుకొనే వారు. ఉన్నదానితో సంతృప్తి చేందాలని చెప్పేవారు. ఆయన జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. ఎప్పుడు ఉద్యోగాన్ని ఉత్సహంగా నిర్వహించేవారు. విద్యార్థులతో, అధ్యాపకులతో అవగాహానతో మాట్లాడేవారు.

**డా.కె.దీప్తి**
**కెమిస్ట్రీ అధ్యాపకురాలు**

# టేకీ గారు ఊతపదం టీకే

గోదావరి జిల్లాల తెలుగు, ఉత్తర భారత దేశంలో ఉద్యోగం చేసిన తాలుకు హిందీ, విశ్వవిద్యాలయానికి అవసరమైన ఇంగ్లీష్ ఈ మూడు భాషలన్నీ మేళవిస్తూ మధ్య మధ్యలో ఎన్నో హిందీ సూక్తులను ప్రస్తావన చేస్తూ, కొన్ని హిందీలోని చమత్కారాల్ని చెప్పేవారు టేకీ గారు. ఆయన మాట్లాడుతున్నప్పుడు హిందీ ఆయన మాతృభాషేమో అన్నంతగా ఉండేది. బహుశా ఉత్తర భారతదేశం వైపు ఉద్యోగంలో ఆయన అంతలా మమేకమయ్యారని మనం భావించవచ్చు. ఆచార్య ఎస్.టేకి అనే పేరు చూసేసరికి,వినేసరికి ఈయన వేరే రాష్ట్రానికి చెందిన వ్యక్తి అని భావిస్తూ ఉండేవారు. కానీ టేకి అనేది ఆయన ఇంటిపేరుగా సూరయ్య ఆయన తల్లిదండ్రులు పెట్టిన పేరుగా తెలుసుకునేసరికి ఓహో గోదావరి జిల్లాల అచ్చ తెలుగు పదహారణాల మా మనిషి అని అనిపిస్తూ ఉండేది.ఎస్.టేకి గా తన పేరుని ఆయన ప్రసిద్ధపరచుకున్నారు.

నిత్యం ఏదో ఒక విషయం మీద పరిశోధన చేస్తూ ఉండేవారు. పరిశోధన పత్రాలను ఆయా విభాగానికి చెందిన జర్నల్స్ లో ప్రచురిస్తూ ఉండేవారు. వారి రచనలన్నీ ముద్రిత గ్రంథాలు, వారి పరిశోధనా పత్రాలు కలిగిన జర్నల్స్ తో ఒక సెల్ఫ్ అంతా నిండిపోయి ఉంటుంది. జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని ఎన్నో మేనేజ్మెంట్ కు సంబంధించిన విషయాలపై చర్చలు జరిపారు.ఒక విధంగా విశ్వవిద్యాలయ పతాకాన్ని ఎన్నో సదస్సుల్లో ఎగురవేసిన ఖ్యాతి టేకీ వమా గారికి దక్కుతుందనేది అందరికీ తెలిసిన విషయం కూడా.

ఉద్దేశపూర్వకంగా ఏవ్యక్తిని నిందించడంకానీ,కించపరచడం కానీ చేసేవారుకాదు. సాధ్యమైనంత వరకు ఆయన అధికారిగా ఉన్న బాధ్యతల సమయంలో సామరస్య పూర్వకంగానే వెళ్ళమని అందరితో చెబుతూ ఉండేవారు. ఏదైనా విషయాన్ని ప్రస్తావన చేసినప్పుడు తప్పనిసరిగా దాన్ని పరిష్కరించడానికి సానుకూలంగా ప్రయత్నం చేద్దాం అని చెబుతూ ఉండేవారు.చేసేవారు. ఎన్నో గుప్త దానాలు కూడా చేశారు. తన శక్తి మేరకు ఎంతోమందికి సహాయం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆచార్యునిగా, ప్రిన్సిపాల్ గా, రిజిస్ట్రార్ గా, ప్రత్యేక అధికారిగా తన బాధ్యతలను సమర్థవంతంగా ఆయన నిర్వహించారని చెప్పవచ్చు.ఒక మనిషి వెళ్లిపోవడం అంటే అతని కూడా ఎన్నో అనుభవాలను సమర్థతను తీసుకుని వెళ్లిపోవటమే.ఆలోటు మరెవరూతీర్చలేనిది.

**డా.పడాల రాజశేఖర్ సైకాలజీ విభాగం**

## అడ్మినిస్ట్రేషన్ స్కిల్స్ ప్రశంసనీయం

ఆచార్య ఎస్.టేకి గారు యూనివర్సిటీ ఈసీ మెంబర్ గా, రిజిస్ట్రార్ గా, ప్రిన్సిపాల్ గా, డీన్ గా ఎన్నో కీలక బాధ్యతలను చేపట్టారు. ఆయన వరించిన ప్రతీ పదవికి న్యాయం చేసేవారు. చక్కని పరిపాలన దక్షుడుగా ప్రతీ సమస్యను తనదైన రీతిలో పరిష్కరించేవారు. ప్రతీ వీసీకి కుడి భుజంగా ఉండేవారు.ఆయన విశ్వవిద్యాలయానికి ఎన్నో సేవలు అందించారు. ఆయన లేనిలోటు తీరనిది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను.

**కె.మనోహర్**
**పి.ఎస్ టూ వీసీ**

## టేకిగారి మరణవార్త దిగ్భ్రాంతికి గురిచేసింది.

ఆచార్య టేకిగారి మరణవార్త నన్ను చాలా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఒక ఉపాధ్యాయుడిగా ఆయన విశ్వవిద్యాలయ ప్రగతికీ, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషి చిరసర్మణీయం. ఆయన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా పని చేస్తున్న కాలంలో ఆయనకు సన్నిహితంగా పని చేసే అవకాశం కల్గింది. 2018 సంవత్సరంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అదనపు వేతనాలు ఇచ్చే విషయంలో అప్పటి ఉపకులపతిని ఒప్పించడానికి ఆయన ఈసీ మెంబర్ గా చేసిన కృషి మరువలేనిది. ప్రొఫెసర్ టేకి గారు విశ్వవిద్యాలయ సమస్యల పరిష్కారంలో వారి చొరవ, నైపుణ్యాలకు అధికారులు అభినందించేవారు. వారి ప్రవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**కుందేటి రవికుమార్, పి ఎస్ టు రిజిస్ట్రార్**

## విద్యార్థి శ్రేయోభిలాషి

ఆచార్య టేకిసార్ నాకు సోదర సమానులు. విద్యార్థుల క్షేమం కోసం ప్రయోజనం కోసం నిరంతరం కృషి చేసేవారు. విద్యార్థులకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చేవారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ కు ఆయన ప్రోత్సాహం మరువలేనిది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి దేవుడు ఆదరణ దయచేయాలని ప్రార్థిస్తున్నాం.

**డా. కె లావణ్య కుమారి**
**అధ్యాపకురాలు, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్**

## సైకాలజీకి చక్కని సహకారం

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ గా డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీకి చక్కని సహకారాలను అందించారు. వారి సహకారంతో చైల్డ్ సైకాలజీ డిప్లమో కోర్సు, సైకాలజీ ల్యాబ్ అభివృద్ధి, ఎంఎ సైకాలజీని ఎంఎస్సీ సైకాలజీ గా మార్చడం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

**డా. ఎన్. నారాయణ**
**డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ**

## భాషా ప్రేమికులు

ఆచార్య ఎస్.టేకి గారికి తెలుగు భాష అంటే అమితమైన ప్రేమ. తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్కువ సెమినార్లకు ఆయనే అధ్యక్షత వహించి సదస్సులను విజయవంతం చేసేవారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులను ప్రోత్సహిస్తూ ఉండేవారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాం.

**డా.టి.సత్యనారాయణ**
**తెలుగుశాఖ అధ్యాపకులు**

## సమర్థులైన ప్రొఫెసర్ టేకి గారు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్.టేకి గారి అకాల మృతి యూనివర్సిటీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని, ఎఫిలియేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్స్ సభ్యులకు మరియు ప్రిన్సిపాల్స్ కి బాధ కలిగించింది. టేకి గారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుతున్నాను.

**టికే విశ్వేశ్వరరెడ్డి**
**గౌరవాధ్యక్షులు,ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎఫిలియేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్.**

## జీవితాన్ని ప్రభావితం చేశారు

నా జీవితాన్ని ప్రభావితం చేసిన అతి కొద్దిమందిలో ఒకరు టేకి గారు.ఆయనను మరువలేను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

**డా.మల్లిడి అమ్మిరెడ్డి,**
**అసిస్టెంట్ ప్రొఫెసర్, డి.సి.ఎం.ఎస్**

## మా మంచి 'సార్'

"నడకలోని చురుకుదనం, మాటలోని కమ్మదనం, చేతల్లోని మంచితనం కలకలిపితే మా గురువు ఆచార్య ఎస్. టేకి"

**మనోజ్ దేవ**
**అధ్యాపకులు, కాకినాడ క్యాంపస్**

## ఈ సంఘటనను నమ్మలేకపోతున్నాను

2007వ సంవత్సరంలో నేను జాయిన్ అయ్యాను. 2010 సంవత్సరంలో టేకి గారు జాయిన్ అయ్యారు.నా కుమారుని పుట్టినరోజుకి మా ఇంటికి వచ్చారు. అయితే ఇప్పటివరకు వృత్తిపరంగా చాలా పాలసీ మేటర్లలో నేను ఆయనతో విభేదించాను. అయినప్పటికిని ఆయన లేడు అన్న విషయాన్ని నేను ఇప్పటికి నమ్మలేకపోతున్నాను.ఆయన ఆత్మ మరియు ఆయన కుటుంబం చల్లగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

**డా.బి.జగన్ మోహన్ రెడ్డి, ఈసీ మెంబర్**

## నివాళి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఓ.ఎస్.డి గా పని చేస్తూ అకస్మాత్తుగా మరణించిన ఆచార్య ఎస్.టేకి గారు విశ్వవిద్యాలయానికి చేసిన సేవలు చిరస్మరణీయం, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం.

**డా.లక్ష్మీపార్వతి, డా.నైనాజైస్వాల్**
**డి.పి.ఆర్.ఓ ప్రాన్సిస్**

## మీ అకాల మరణం నన్నెంతో కలిచివేసింది...

ఆచార్య మీరు ఇక లేరన్న నిజం అబద్ధమైతే బాగుండు... మీ అకాల మరణం నన్నెంతో కలిచివేసింది... మీరెప్పటికి మా హృదయాలలో నిలిచిపోతారు సర్.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను.

**డా.వినకోటి రామకృష్ణ**
**అధ్యాపకులు, కాలేజ్ అఫ్ ఎడ్యుకేషన్.**

## ఆయన మరణం తీరని లోటు

టేకి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఈ సమయంలో దేవుడు కుటుంబానికి గుండె ధైర్యాన్ని, బలాన్ని ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. సార్ తో గడిపిన ఆ క్షణాలు గొప్ప జ్ఞాపకాలు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

**వి. సుందర్**
**జూనియర్ అసిస్టెంట్, ప్రిన్సిపాల్ ఆఫీస్**

## ఓ ఆచార్య నీ ప్రస్థానం అమోఘం

భువి నుండి దివికి ఎగిసిన ఓ ఆచార్య నీ ప్రస్థానం అమోఘం నీ కార్యదీక్ష అనితరా సాధ్యం నీ నిబద్ధత అనిర్వచనీయం నీవు మాలో నింపిన స్ఫూర్తి మాకు ఆదర్శప్రాయం మీ నిష్క్రమణ విద్యారంగానికి తీరని లోటు. అందుకోండి మా అశ్రు నిరాజనం అనుగ్రహించాలి ఆ దేవుడు మీ ఆత్మకు శాంతి.

**తాతపూడి జయశ్రీ**
**కార్యదర్శి**
**బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ**

## మిస్ యు ప్రొఫెసర్ టేక్ సర్

మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. ప్రొఫెసర్ టేకి సర్‌ని కోల్పోయిన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. మిస్ యు ప్రొఫెసర్ టేక్ సర్

**- జి. వర్మ,సి.సి.జోసెఫ్**
**సైకాలజీ పూర్వ విద్యార్థి**

## సహకార మూర్తిమత్వం

కూచిపూడి డిప్లొమా కోర్సు ప్రతిపాదన చేసినప్పటి నుండి ప్రారంభోత్సవం వరకు టేకిసర్ ఎంతో సహకారం అందించారు. ఈ కోర్సు విషయంలో ఎప్పుడు సర్ దగ్గరకు వెళ్లిన , కాల్ చేసిన అమ్మా అనే పిలుపుతో వెంటనే స్పందించి, నేను చేయవలసిన పనులను చెప్పేవారు. సర్ కి కళలు అంటే చాలా ఇష్టం .

ఈ కోర్స్ విషయంలో నన్ను చాలా ప్రోత్సాహించారు. అదే ఇష్టంతో వాళ్ళ కూతురు తులసిక ను నా దగ్గర నాట్యం నేర్చుకోమని, గత ఏడాది వేసవి సెలవుల్లో కొన్ని రోజులు పంపించారు. బహుశా కూచిపూడి డిప్లొమా కోర్సు ప్రారంభోత్సవమే సర్ చివరి కార్యక్రమం అనుకుంటా. సర్ ముఖంలో చిరునవ్వు , అమ్మా అనే పిలుపు కూచిపూడి డిప్లొమా కోర్స్ ఉన్న%శీ%త కాలం మాతో ఉంటుందని, సార్ బ్లెస్సింగ్స్ ఎప్పుడూ వుంటాయని, ఆయన పవిత్ర ఆత్మకు సద్గతి కలగాలని అశ్రు నయనాలతో భగవంతుని ప్రార్థిస్తున్నాను.

**కె.శ్రీరాజ రాజేశ్వరిదేవి,**
**అసిస్టెంట్ ప్రొఫెసర్, నన్నయ యూనివర్సిటీ.**

## మార్గదర్శి

నాకు టేకిసర్ తో ఉన్న పరిచయం అతి తక్కువ సమయంలోనే ఆయనతో ఉన్న అనుబంధం ఆయనతో ఉన్నటువంటి సాన్నిత్యం పనివాతావరణం లో ఎలా మెలగాలనేది ఆయన దగ్గరే నేర్చుకున్నాను.ఆయన ఒక మంచి మార్గదర్శి అని చెప్పవచ్చు. ఆయనలేని లోటు కచ్చితంగా మనందరికీ ఉంది. పరలోకంలో ఎక్కడున్నా ఆయన ఆత్మకు మంచి శాంతి కలగాలని కోరుకుంటూ..

**బాలకృష్ణ మాణిక్యం.**
**అధ్యాపకులు, కాలేజీ అఫ్ ఇంజనీరింగ్.**

## స్నేహశీలి

ఆచార్య టేకి గారు స్నేహశీలి,సమర్థవంతమైన ఆదర్శ ఆచార్యులు.ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి వారు చేసిన సేవలు చిరస్మరణీయం. భగవంతుడు వారి ఆత్మకు శాంతి ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

**జి.రాధాదేవి**
**ఆంగ్లవిభాగ అధ్యాపకురాలు**
**ఎం.యస్.యన్ క్యాంపస్,కాకినాడ.**

## ఆదర్శ మూర్తి

నిరంతరం శ్రమిస్తూ ఉండాలని ప్రతిఒక్కరు వ్యక్తిగతం గాను, విశ్వవిద్యాలయానికి మనవంతు కృషి చేస్తూ చక్కటి అభివృద్ధి పథంలో ఉంచాలని ఎల్లప్పుడూ ఆకాంక్షించే ఆదర్శ వ్యక్తి మన ఆచార్య ఎస్. టేకి గారు.

**డా.ఎం. గోపాలకృష్ణ**
**అధ్యాపకులు,కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్**

## స్నేహశీలి, మృధుస్వభావి..

స్నేహశీలి, మృధుస్వభావి, అందరికి మంచి జరగాలని ఆకాంక్షించే వ్యక్తి అయిన ప్రొఫెసర్ టేకి గారు మన మధ్య లేకపోవటం చాలా బాధాకరం.

**శ్రీమతి వి. సంధ్య**
**ప్రిన్సిపాల్,వి.యస్.లక్ష్మి మహిళా డిగ్రీ %ద%పి.జి.కళాశాల, కాకినాడ**

## మృదు స్వభావిని మరువలేము

విద్యార్థులకు చక్కటి విద్యను బోధించడమే కాదు సమాజానికి హితం చేకూరే పనులు చేపట్టడంలోనూ ఆచార్య ఎస్.టేకి ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారు. చిరు నవ్వుతో అవతలి వ్యక్తిని ఆకట్టుకునే స్వభావం, అందరినీ ఆప్తులుగా చేసుకోగలిగే నడవడిక ఆయన సొంతం. విద్యార్థులకు తరగతి గదిలో వెలిబుచ్చే సందేహాలనే కాదు, ప్రాంగణంలో వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారంలోనే ఆయన రూటే సెపరేటు. అందుకనే ఆచార్య టేకి ఇక లేరనే నిజాన్ని విద్యార్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధ్యాపకుడిననే సరిహద్దు గీసుకుని ఉండకుండా అందరివాడిగా మెలిగి ఆత్మీయుడయ్యారు. పత్రిక రంగంలోని వారితో కూడా స్నేహభావం చూపిస్తూ, ప్రభుత్వాలు సమర్పించే బడ్జెట్లు, రాజకీయ విశ్లేషణలతో ముందుండే ఆచార్య మీ స్మృతులు విద్యార్థులకు సరైన మార్గదర్శకాలు కావాలని ఆశిస్తున్నాను.

**ఎం.వి.రమణ గంధం**
**జర్నలిస్ట్, రాజానగరం**

## టేకిసర్ మీరు లేరనే బాధ మా మనసులను కలచి వేస్తుంది.

ప్రస్తుతం మీరు మాతో లేకపోయినా మీ జ్ఞాపకాలు గుర్తుచేస్తూనే ఉంటాయి. నిజానికి మరణం అనేది మనకు ఇష్టమైన వారిని వారి బాధలు నుండి విముక్తి చేస్తుంది. కానీ మనల్నీ బాధలో పడేస్తుంది. మీరు గడిపిన జీవితం మాకు చాలా స్ఫూర్తి దాయకంగా మారింది. మీ విద్యార్థులుగా మీ మరణానికి మేము చింతిస్తున్నాము.మా హృదయానికి దగ్గరగా ఎప్పుడు మీరు నిలిచే ఉంటారు. మీ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నాను.

**పి.పూర్ణిమ**
**బిఈడి, విద్యార్థి**

## ఇదే మా అశ్రునివాళి

ఆచార్య ఎస్ టేకి గారి ఆత్మ శాంతి కలగాలని మేము (విద్యార్థులం) మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. వారికి ఇదే మా అశ్రునివాళి

**పి ఎస్ హెచ్ ఎస్ ఎన్ దత్తాత్రేయ**
**విద్యార్థి, జియో సైన్సెస్**

## త్రికరణశుద్ధిగా విధుల నిర్వహణ

టేకి గారు మన మధ్యన లేకపోవడం నిజంగా చాలా బాధాకరం. వారు తమ యొక్క విధి ని త్రికరణశుద్ధిగా నిర్వహించారు. తోటవారికి తమ వృత్తి విషయములందు ఎంతో మార్గదర్శకత్వం చూపించి సహకారమిచ్చే వారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను.

**ఎస్.వి. రాజశేఖర్,**
**జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ విభాగం**

## చెరగని చిరునవ్వు

మీరూపం మా కళ్ళెదుట ఉంది.
మీమాటలు మాకు వినిపిస్తూనే ఉన్నాయి. మీచెరగని చిరనవ్వుతో మా మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మీ మరణం మాకు తీరని లోటు..
బాధాతప్త హృదయంతో...

**కె.వెంకటేష్**
**విద్యార్థి, ఎంఏ పొలిటికల్ సైన్స్**



## విద్యార్థి మిత్రులు టేకిసార్

టేకిసార్ మరణ వార్త హృదయాన్ని కదిలించింది. మానసిక ఇబ్బందికి గురయ్యాను. ఆయన విద్యార్థుల పట్ల ఎంతో స్నేహ స్వభావంతో మెలిగేవారు. విద్యార్థి లోకానికి ఆయన లేని లోటు తీరనిది. పూర్వ విద్యార్థులమైన ఎంతో ప్రేమగా పలకరించేవారు, సహకరించేవారు.

**ముహమ్మద్ దర్గాపాష**
**పూర్వవిద్యార్థి ఎం.ఏ తెలుగు (2013-15)**

## టేకీ సర్.. మీ మనస్సు.. చల్లని జలపాతం..

టేకి సర్..మీ మనస్సు వెన్నెల్లో జాలువారే చల్లని జలపాతం..... మీరు చేసిన సేవ అతీతమైనది విశ్వవిద్యాలయానికి ..... మీ మరణం దేహానికి మాత్రమే మీకు, ఆత్మకి కాదు ......
ఓం శాంతి ఓం శాంతి

**శ్రీనివాస్, తెలుగువిద్యార్థి**

## స్పృహ సైకాలజీ మిత్రులు

పూర్వవిద్యార్థులకు అత్యంత ఆత్మీయ, అనురాగ స్ఫూర్తి ప్రదాత ప్రో. టేకీ చిరస్మరణీయులు , ప్రతీ పూర్వ విద్యార్థుల మనస్సులలో ఆయన పట్లగల గౌరవ, అభిమానాలు అమూల్యం.స్పృహ సైకాలజీ అల్యూమిని అసోసియేషన్ తరపున అయనకు హృదయ పూర్వక నివాళులు!!






ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in